# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :128 EDITOR: CHERUKU UPENDAR, DATE : SATURDAY 16 SEPTEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 128 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 16 సెప్టెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## సూర్యుడి అధ్యయనం ఆదిత్య-ఎల్ మిషన్ సక్సెస్‌ఫుల్

### శుక్రవారం తెల్లవారుజామున ఆదిత్య ఎల్1.. మరో కక్ష్యలోకి ప్రవేశం

బెంగుళూరు- ప్రభాత సూర్యుడు

సూర్యుడి అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మిషన్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతోంది. ఆ ఉపగ్రహం ఎల్1 పాయింట్ వైపు వెళ్తోంది. అయితే ఇవాళ తెల్లవారుజామున ఆదిత్య ఎల్1.. మరో కక్ష్యలోకి ప్రవేశించింది. నాలుగో సారి కక్ష్య పెంపు సజావుగా సాగినట్లు ఇస్రో తన



మిగతా 2లో...

## మళ్లీ తెరపైకి..

# గులాబి సెంటిమెంట్

### కీలకమైన స్థానాలపై మేధోమథనం
### ఆపరేషన్ ఆకర్ష్‌తో వేగం పెంచుతున్న బీఆర్ఎస్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలు కాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఏకంగా 115 మంది అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల సమరంలోకి దిగింది. నియోజకవర్గాల్లో ప్రచారం కూడా మొదలుపెట్టేసింది. ప్రతిరోజూ గ్రౌండ్ లోని పరిస్థితులను అంచనా వేసి? నేతలకు ఫీడ్ బ్యాక్ ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. అసంతృప్తులను కూడా లైన్ లోకి తీసుకువచ్చే పనిలో పడింది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్? ఈసారి ఎలాగైనా తెలంగాణలో పాగా వేయాలని చూస్తోంది. అందుకు తగ్గట్టే కార్యాచరణను సిద్ధం చేయటంతో పాటు? ఆపరేషన్ ఆకర్ష్ తో నేతలను చేర్చుకుంటూ వేగం పెంచుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో? అధికార బీఆర్ఎస్ మరోసారి సెంటిమెంట్ అస్త్రాన్ని కూడా సంధించేందుకు రెడీ అవుతున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్ ను ఇరుకున

మిగతా 2లో...

## గేమ్ ఛేంజర్ కానున్న
# ఆసియా కారిడార్




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

జీ20 సమావేశాల చరిత్రలోనే ఇన్ని నిర్దిష్ట ఫలితాలు సాధించిన సమావేశం మరొకటి లేదు. అద్భుత రికార్డ్ ఇదీ. దీన్ని విజయవంతం చేసిన ఘనత మాత్రం ఖచ్చితంగా ప్రధాని మోడీదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. శశిథరూర్ కూడా జీ20 సమావేశాలను దెప్పిపొడిచాడు. షో టప్ అన్నాడు. ఇంత పకడ్బందీగా నిర్వహించినందుకు మోడీని అందరూ పొగుడుతుంటే కాంగ్రెస్ మాత్రం జీర్ణించుకోవడం లేదు. వీరిని ఏమనాలి.. నిజంగా ఈ సమావేశాల ఫలితాలు భారత్ పై ప్రపంచం ఉంచిన భరోసాగా చెప్పొచ్చు.ప్రపంచంలో

మిగతా 2లో...

## ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు

### చరిత్ర క్రియేట్ చేశామన్న కేసీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన దినం ఇది అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఒకేసారి తొమ్మిది వైద్య కళాశాలలు ప్రారంభించుకోవడం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతి భవన్ నుంచి వర్చువల్ విధానంలో ఒకేసారి 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి,

మిగతా 3లో...

## దేశానికే దిక్సూచిగా నిలిచిన
# తెలంగాణ
### మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలో 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్ తరగతులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ప్రగతి భవన్ నుండి వర్చువల్ గా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర చరిత్రలో సుదినం. ఒక రాష్ట్రం ఒకేసారి 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించడం దేశ వైద్య రంగ చరిత్రలోనే మొదటిసారి. ఇది సీఎం కేసిఆర్ పట్టుదలకు నిదర్శనం. రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం అందు బాటులోకి రావాలని ఆయన మార్గ నిర్దేశంలో ఇంత గొప్ప విజయాన్ని సాధించామని

మిగతా 2 లో...

## కవితకు
# 10 రోజులు గడువు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటీషన్ సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈడీ అధికారాలను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటీషన్ ను ఈ నెల 26వ తేదీకి వాయిదా పడింది. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా నోటీసులు ఎలా ఇస్తారంటూ కవిత ఈ పిటీషన్ ను దాఖలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం

మిగతా 2లో...

## కేసీఆర్ విజన్‌తోనే స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ

- ప్రఖ్యాత క్రీడా పోటీలకు కేంద్రంగా హైదరాబాద్
- జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సాట్స్ సహకారం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రంలో అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదిక అవుతోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఎల్‌బి స్టేడియం (బాక్సింగ్ హాల్)లో రేపు ప్రారంభం కానున్న 'థాయ్ బాక్సింగ్' పోటీల పోస్టర్‌ను ఆయన ఈరోజు తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తోనే గత దశాబ్ది కాలం నుండి అనేక క్రీడా సంఘాలకు ఇచ్చిన సహకారంతోనే అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు హైదరాబాద్ వేదిక అయిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఒకవైపు గ్రామంలో క్రీడా మైదానాలు నిర్మించి, గ్రామీణ క్రీడా రంగాన్ని

మిగతా 2లో...

## తుమ్మలతో
# కాంగ్రెస్ నేతల సమావేశం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కాంగ్రెస్ ముఖ్య నేతలు సమావేశం అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రేతో పాటు టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సలహా పలువురు నేతలు హైదరాబాద్‌లోని తుమ్మల ఇంటికి వెళ్లారు. పదిహేడో తేదీన కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో విజయభేరి బహిరంగసభ నిర్వహిస్తోంది. ఆ సభలో తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరే అవకాశం ఉంది. ఈ నెల 16, 17 తేదీలలో జరుగనున్న సీడబ్ల్యూసీ

మిగతా 2లో...

## సిరిసిల్ల ప్రజలకు నేనేంటో తెలుసు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



సిరిసిల్ల ప్రజలకు తెలుసు నేనేం చేసానో? వారిపై నాకు నమ్మకం ఉంది? అందుకే ప్రతిజ్ఞ చేసానని మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కృతజ్ఞత ర్యాలీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క డిగ్రీ కాలేజీ కోసం సిరిసిల్ల వేములవాడ మధ్య గొడవ జరిగిందని అన్నారు. అరవై ఏండ్ల పాలనలో ఒక్క డిగ్రీ కాలేజ్ కోసం లొల్లి అయిందని మంత్రి తెలిపారు. ఈరోజు తెలంగాణలో సిరిసిల్లలో విద్యా వైద్యం విషయంలో అగ్రస్థానంలో వుందని గుర్తు చేశారు. డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణా నెంబర్ వన్

మిగతా 2లో...

## నర్సాపురం...
# సీటు ఎవరికి




మెదక్- ప్రభాత సూర్యుడు

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది ఇప్పట్లో తేలే వ్యవహారంలా కనిపించడం లేదు. నర్సాపూర్ అభ్యర్థి ఎంపిక వ్యవహారంపై పార్టీ అధిష్టానం తేల్చకపోవడంతో క్యాడర్‌లో స్తబ్దత నెలకొంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో అధికార పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించడంతో వారంతా ప్రచారం చేసు

మిగతా 2లో...

# గేమ్ ఛేంజర్ కానున్న ఆసియా కారిడార్

(మొదటిపేజీ తరువాయి)

రెండు కూటములు రెండు విధాలుగా ఉన్నాయి. రెండో చైనా, రష్యా డామినేటెడ్ కూటమి. జీ7 ప్రాశ్చాత్య కూటమి. క్వాడ్ కాకుండా బ్రిక్స్, చైనా సపరేట్ కూటములు షాంఘై లాంటివి పెట్టుకున్నారు. చైనా కూటముల్లోనూ భారత్ ఉంది. రెండూ కూటములకు సభ్యురాలిగా ఉన్న దేశం భారత్. అదే మనకు ఉపయోగపడింది. న్యూఢిల్లీ లీడర్ షిప్ సమ్మిట్ డిక్లరేషన్ జరిగింది. ఈసారి కష్టం డిక్లరేషన్ జరగడం సాధ్యం కాదు అనుకున్నారు. పోయిన సారి బాలిలో రష్యా వ్యతిరేకించింది. కానీ మోడీ మాత్రం దీన్ని సక్సెస్ చేసి నిరూపించారు. ఈసారి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా 83 పేజీల తీర్మానాన్ని 20 దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించడం విశేషం.భారత్, పశ్చిమాసియా, యూరప్ మధ్య ఆర్థిక ఏకీకరణకు ఈ కారిడార్ నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మానవ నాగరికత అభివృద్ధికి మౌలిక సదుపాయాలే బలమైన పునాదులు. సరిగ్గా వీటినే తమకు అనుకూలంగా మార్చుకోవాలని జిబి20 లోని ప్రభావవంత దేశాలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ కారిడార్ నిర్మాణానికి ముందుకు వచ్చాయి. వాస్తవానికి మౌలిక వసతులు మెరుగుపడితేనే సుస్థిర అభివృద్ధి అనేది సాధ్యమవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలోని పలు పరిణామాలు ఇదే విషయాన్ని వెల్లడించాయి. అందుకే సభలు ప్రారంభమైన మొదటి రోజే కారిడార్ విషయం చర్చకు వచ్చింది. అయితే చాలామంది ఇది చర్చల దశలోనే ముగిసిపోతుంది అనుకున్నారు. అయితే పలు దేశాలు దీనిపై ముందుకే అడుగులు వేయడంతో అతి త్వరలో నిర్మాణం జరుగుతుందని సంకేతాలు కనిపిస్తున్నాయి. దీని ఆధారంగానే ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలు పురుడు పోసుకుంటాయని భారత్, గల్ఫ్, యూరప్ భావిస్తున్నాయి.

# కవితకు 10 రోజులు గడువు

(మొదటిపేజీ తరువాయి)

కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనకు ఇచ్చిన సమన్లను రద్దు చేయాలని ఆమె పిటీషన్ లో కోరారు. నళిని చిదంబరానికి ఇచ్చిన వెసులుబాటు తనకు ఇవ్వాలని కవిత తన పిటీషన్ లో కోరారు. సుప్రీంకోర్టు ఇదివరకు కొన్ని ఆదేశాలు జారీ చేసిందని.. అందులో మహిళల్ని విచారణ కోసం ఒత్తిడి చేయవద్దని పేర్కొందని కవిత తరపు లాయర్ వాదించారు. ఈ మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని కోర్టు చెప్పిందని తెలిపిదం?. నళిని చిదంబరం విషయంలో కోర్టు తుది తీర్పు ఇచ్చేవరకు విచారణ కోసం ఒత్తిడి చేయవద్దని కోర్టు చెప్పిందని.. ఇదే తరహా ఆదేశాలను కవితకు కూడా వర్తింప చేయాలన్నారు. మరో కేసులో కస్టమ్స్ యాక్ట్ అంశంలోనూ మహిళలపై కఠినంగా వ్యవహరించవద్దు అని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మనీలాండరింగ్ చట్టంలో కూడా మహిళలకు రక్షణ కల్పించాలని చెబుతోందని.. బెయిల్ కోసం ఉద్దేశించిన సెక్షన్ 45లో కూడా మహిళలకు వెసులుబాటు కల్పించాలని ఉందని కవిత తరపు లాయర్ తెలిపారు. కాబట్టి మహిళలను ప్రత్యేక కేటగిరీగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశంపై తుది ఉత్తర్వులు వెలువడాలి. ఫైనల్ హియరింగ్ కోసం డేట్ ఇవ్వాలని కోరారు. అప్పటి వరకు ఈ సమన్లను వాయిదా వేయాలని కోరారు. అయితే తాము 10 రోజులు ముందుగా చెబుతాం అన్నాం. ఆ మేరకు 10 రోజుల సమయం ఇచ్చామని ఈడీ తెలిపింది. కవిత ఇప్పటికే రెండు పర్యాయాలు విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు ఆమె బిజీగా ఉంటే, మరో 10 రోజులు సమయం పొడిగిస్తామని ఈడీ తెలిపింది. అంతే తప్ప సమన్లను నిరవధికంగా వాయిదా వేయడం కుదరదని ఈడీ స్పష్టం చేసింది. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు విజ్ఞప్తి మేరకు కేసు విచారణ సెప్టెంబర్ 26కు వాయిదా వేస్తున్నామని.. అప్పటి వరకు సమన్లు వాయిదా వేయాలని మేము రికార్డు చేయాలా అని ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. అవసరం లేదు. మేము వాయిదా వేస్తామని ఈడీ చెప్పింది. దీంతో కవితకు మరో పది రోజుల పాటు ఊరట లభించించినట్లయింది. లిక్కర్ స్కాం కేసులో ఈడీ కవితకు సెప్టెంబర్ 14న మరోసారి నోటీసులిచ్చింది. సెప్టెంబర్ 15న విచారణకు రావాలని ఆదేశించింది. హైదరాబాద్ లోని కవిత ఇంటికి నోటీసులు పంపగా..మెయిల్ ద్వారా మరో సెట్ నోటీసులను జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. కవితనీ ఈడీ అధికారులు ఇప్పటికే మూడు సార్లు విచారించారు. మార్చి 16, 20, 21 తేదీల్లో మూడు సార్లు విచారించింది.

# సూర్యుడి అధ్యయనం ఆదిత్య-ఎల్ మిషన్ సక్సెస్‌ఫుల్

(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది. ఈ ఆపరేషన్ చేపట్టిన సమయంలో.. మారిషస్, బెంగుళూరు, షార్, పోర్టు బ్లెయిర్‌లో ఉన్న ఇస్రో స్టేషన్లు ఆ శాటిలైట్‌ను ట్రాక్ చేసినట్లు వెల్లడించాయి. ఫిజి దీవుల నుంచి ఆదిత్య ఎల్1కు చెందిన పోస్టు బర్న్ ఆపరేషన్స్ పర్యవేక్షిస్తున్నారు. కొత్త కక్ష్య 256 కి.మీ లీ 121973 కి.మీ దూరంలో ఉన్నట్లు ఇస్రో పేర్కొన్నది. మళ్లీ ఈ నెల 19వ తేదీన కక్ష్య పెంపు ఉంటుందని ఇస్రో తెలిపింది. ట్రాన్స్ లాగ్రాజియన్ పాయింట్ 1 లోకి వెళ్తుందని, భూ కక్ష్య నుంచి ఆదిత్య దూరం అవుతుందని ఇస్రో పేర్కొన్నది. 19వ తేదీన ఉదయం 2 గంటలకు ఈ ఆపరేషన్ చేపట్టనున్నారు.

# మళ్లీ తెరపైకి గులాబీ సెంటిమెంట్

(మొదటిపేజీ తరువాయి)

పెట్టేలా అస్త్రాలను సిద్ధం చేస్తున్నట్లు తాజా పరిస్థితులను బట్టి అర్థమవుతోంది. ఉద్యమం తర్వాత టీఆర్ఎస్? అంటే తెలంగాణ, తెలంగాణ అంటే టీఆర్ఎస్ అన్న పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. సెంటిమెంట్ నినాదంతో సక్సెస్ అయిన పార్టీల్లో టీఆర్ఎస్ ఒకటి అని చెప్పొచ్చు. తెలంగాణ సాధనలో అగ్రభాగన ఉన్న టీఆర్ఎస్? రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత? అనూహ్యంగా రూట్ ను మార్చేసింది. ఏకంగా టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చేశారు అధినేత కేసీఆర్. తెలంగాణ పేరుతోనే రాజకీయం చేసే ప్రాంతీయ పార్టీ? తెలంగాణ అనే పదమే లేకుండా పార్టీ పేరును మార్చటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చినప్పటికీ? తెలంగాణపై తమకే పేటెంట్ ఉందన్నట్లు అడుగులు వేస్తోంది బీఆర్ఎస్. సమయం, సందర్భాన్ని బట్టి? నాటి ఉద్యమ ఘట్టాలను గుర్తు చేస్తూ? ప్రత్యర్థులను ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ సెంటిమెంట్ తో పెద్దగా పని ఉండదని అంతా భావించినప్పటికీ? 2014, 2018 ఎన్నికల్లో సెంటిమెంట్ అస్త్రాన్ని ఫర్ ఫెక్ట్ గా వాడేసింది గులాబీ పార్టీ. ముఖ్యంగా 2018 ఎన్నికల వేళ? టీడీపీ – కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవటం కేసీఆర్ కు అత్యంత కలిసివచ్చిన అంశమని చెప్పొచ్చు. మహాకూటమి పేరుతో చంద్రబాబు మళ్లీ? తెలంగాణకు వస్తున్నారని, ప్రజలంతా గమనించాలంటూ ఓటర్లను ఆలోచనలో పడేశారు గులాబీ దళపతి. ఇలా ప్రతి సభలోనూ?. వీరి పొత్తును ప్రస్తావిస్తూ తనకు అనుకూలంగా మార్చేసుకున్నారు కేసీఆర్. దీంతో? కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవి చూడగా, గులాబీ పార్టీ 88 సీట్లు సాధించి తిరుగులేని శక్తిగా మారిపోయింది.ఇదిలా ఉంటే మరోకొద్దిరోజుల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గతంలో చంద్రబాబుతో పొత్తు అంశం బెడిసికొట్టడంతో బోల్తా పడిపోయింది కాంగ్రెస్. ఈసారి మాత్రం పక్కాగా ప్లాన్ గా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. కట్ చేస్తే?తెలంగాణలో పార్టీని స్థాపించిన వైఎస్ షర్మిల? కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇస్తారనే చర్చ గట్టిగా జరుగుతోంది. ఇదే విషయాన్ని షర్మిల కూడా ధ్రువీకరించారు. ఇటీవలే ఢిల్లీలో సోనియా గాంధీతో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆమె? తెలంగాణలో కేసీఆర్ ను పడగొట్టడమే తమ లక్ష్యమని ప్రకటించారు. రేపోమాపో ఆమె పార్టీ? కాంగ్రెస్ లో విలీనమయ్యే అవకాశం కనిపిస్తోంది. విలీనం జరగటంతో పాటు షర్మిల గతంలో ప్రకటించిన మాదిరిగా పాలేరులో పోటీ చేస్తే? కాంగ్రెస్ గుర్తుపైనే బరిలో ఉండాల్సి వస్తుంది. అలా కాకుండా రాజ్యసభకు పంపినా? అదే గుర్తుపై వెళ్తోంది. దాదాపు ఆమె తెలంగాణ వేదికగానే రాజకీయాలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు కనిపిస్తోంది.

ఇక ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను నాలుగు దశాబ్దాల నుంచి తెలంగాణలోనే రాజకీయాలు చేస్తున్నానని.. ఏపీ పాలిటిక్స్ లో చొరవ చూపలేదని అన్నారు. తన భార్య, పిల్లలు అందరూ తెలంగాణలోనే ఉంటున్నారని అన్నారు. తాను ఇక్కడి మట్టిలోనే కలిసిపోతానని వ్యాఖ్యానించారు. తనను తెలంగాణ వ్యక్తి లాగా గుర్తించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. సరిగ్గా ఈ ఇద్దరు నేతలను టార్గెట్ చేసే పనిలో పడింది బీఆర్ఎస్. వీరిద్దరిని ప్రస్తావిస్తూ? అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణ కాంగ్రెస్ ను ఇరకాటంలోకి నెట్టాలని చూస్తోంది.

# తుమ్మలతో కాంగ్రెస్ నేతల సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర అగ్రనేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో తుమ్మలతో కాంగ్రెస్ నేతల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశాలలోనే తుమ్మలను కాంగ్రెస్‌లో చేరేలా ఒప్పించినట్లుగా తెలుస్తోంది. పాలేరు టికెట్ తుమ్మలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పిందని తెలుస్తోంది. షర్మిల కాంగ్రెస్ లోకి వస్తే ఆమె స్థానం ఏంటి అనేది క్లారిటీ లేదు. పైగా ఆమె ఎక్కడ నుంచి పోటీ చేస్తుందనేది క్లారిటీ లేదు. ఇప్పటికే ఆమె పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. కానీ అక్కడ తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ లోకి వస్తున్నారు. దీంతో సీటు ఆయనకే దక్కే ఛాన్స్ ఉంది. ఒకవేళ షర్మిల తెలంగాణ ఎన్నికల బరిలో ఉంటే..ఆంధ్రా పెత్తనం అంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసి..కాంగ్రెస్‌కి డ్యామేజ్ చేయవచ్చు అనేది తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్‌ని కేవిపి రామచంద్రరావు నడిపిస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు షర్మిల తెలంగాణ రాజకీయాల్లో ఉంటే కాంగ్రెస్‌కు నష్టం. అందుకే ఆమెకి జాతీయ స్థాయిలో కీలక పదవి ఇస్తారని అంటున్నారు. వరుసగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో తొమ్మిదేళ్లు మంత్రిగా పనిచేసి.. ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లికి గుర్తింపు తెచ్చారు. ఆ తర్వాత 2004లో జలగం వెంకటరావుపై ఓడిపోయారు. ఇక 2009లో సత్తుపల్లి ఎస్సీకి రిజర్వ్ కావటంతో ఖమ్మం నుంచి ఇండిపెండెంట్గా పోటీ చేసిన జలగం వెంకటరావుపై స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. అలాగే 2014లో కాంగ్రెస్ అభ్యర్థి పువ్వాడ అజయకుమార్ పైపోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 2016లో పాలేరు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన.. ఆయన ఇక్కడి నుంచే 2018 ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న తుమ్మలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాలలో గట్టి క్యాడర్ సంపాదించుకున్నారు. టీఆర్ఎస్ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో తుమ్మల పేరు లేకపోవడంతో బీఆర్ఎస్ లో మనుగడా కష్టమని భావించిన తుమ్మల కాంగ్రెస్ లో చేరుతున్నారు.

# సిరిసిల్ల ప్రజలకు నేనేంటో తెలుసు

(మొదటిపేజీ తరువాయి)

గా ఉందన్నారు. ప్రతీ వందమంది డాక్టర్ లలో 43 మంది తెలంగాణాలో తయారు అవుతున్నారని తెలిపారు. నేను రాను బిడ్డో సర్కార్ దవాఖాన కు అనే స్థితి నుంచి సర్కార్ దవాఖానలో మాత్రమే ప్రసవం అయ్యే స్థితికి వచ్చామని తెలిపారు.ఒక్క డాక్టర్ పోస్ట్ కోసం.అడుక్కునే స్థితి నుంచి జిల్లాకు 100 కి పైగా స్పెషలిస్ట్ డాక్టర్ లు అందు బాటులోకి వచ్చారని కేటీఆర్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో 2 కాలేజీలు మాత్రమే కట్టారని తెలిపారు. 9 ఏండ్ల తెలంగాణలో 28 మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ వెనకబాటుకు కారణమని అన్నారు. తిరిగి వారు అధికారం ఇవ్వమంటున్నారని తెలిపారు. సిరిసిల్లలో ఒక్క రూపాయి పంచను, ఒక్క చుక్క మద్యం పంపిణీ చేయను అని చెప్పాను కట్టుబడి వున్నానని మంత్రి కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల ప్రజలకు తెలుసు నేనేం చేసానో? వారిపై నాకు నమ్మకం ఉంది? అందుకే ప్రతిజ్ఞ చేసానని కేటీఆర్ తెలిపారు. అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి కేసీఆర్ ని ఆశీర్వదించాలని కోరుతున్నానని తెలిపారు.

# దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. గత సంవత్సరం 8 కాలేజీలు ప్రారంభించి తెలంగాణ కొత్త రికార్డు సృష్టించింది. ఈ సంవత్సరం మన రికార్డును మనమే అధిగమించాం. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణ వాటా 43 శాతం. ఇది గొప్ప రికార్డు. దేశంలోని మిగితా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి 57 శాతం సీట్లు మాత్రమే అందుబాటులోకి తెచ్చాయి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, 24 గంటల విద్యుత్తు సరఫరా, జిల్లాకో మెడికల్ కాలేజీ, రైతుబంధు వంటి కార్యక్రమాలతో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచింది. ఒకప్పుడు బెంగాల్ ఆలోచిస్తుంది.. దేశం అచరిస్తుంది అనే నానుడి ఉండేది. దాన్ని తిరగరాసిన ఘనత సీఎం కేసిఆర్ ది. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ అని సీఎం కేసీఆర్ సంకల్పిస్తే.. దేశం మొత్తం అదే దారిలో నడుస్తున్నది. ఇప్పుడు తెలంగాణ అచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది అన్నంత గొప్పగా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారు. ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకోవడమే కాదు.. సాధించుకున్న రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ ది. ఈరోజు అడ్మిషన్లు పొందిన వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు. ఇంత గొప్ప పవిత్ర యజ్ఞంలో నాకూ భాగస్వామ్యం కల్పించినందుకు సీఎం కేసీఆర్ కు హృదయ పూర్వక ధన్యవాదాలని అన్నారు.

# నర్సాపురం... సీటు ఎవరికి

(మొదటిపేజీ తరువాయి)

కోవడంలో మునిగి తేలుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అభ్యర్థితత్వాన్ని ప్రకటించకపోవడంతో అనుచరులు ఆందోళనకు గురవుతున్నారు.మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో జాయిన్ అయిన సునీత లక్ష్మారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో, పార్టీలో గందరగోళం నెలకొని ఉంది. మదన్ రెడ్డి చేతిలో వరుసగా రెండు సార్లు 2014, 2018 ఎన్నికల్లో ఓడిపోయిన సునీత లక్ష్మా రెడ్డికి 2023 లో సీట్ ఇస్తానని హామీ ఇవ్వటం తోనే పార్టీ లో జాయిన్ అయ్యానని చెప్తున్నారు.మదన్ రెడ్డి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో టికెట్ తనకే ఇవ్వాలని పట్టుపడుతున్నారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులూ, క్యాడర్ కూడా మదన్ రెడ్డికి టికెట్ ఇస్తే మేము తప్పకుండా గెలిపించుకుంటామని, సునీత లక్ష్మా రెడ్డికి టికెట్ ఇస్తే.. ఆమెకు మద్దతు ఇవ్వబోమని చెబుతున్నారు.రాష్ట్రం మొత్తం టిక్కెట్లు ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్ నర్సాపూర్ తో పాటు నాలుగు నియోజకవర్గాల అభ్యర్థులు ఎవరనేది ప్రకటించకుండా పెండింగ్ లో పెట్టారు. అప్పుడు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటి రామారావు, విదేశీ పర్యటనలో ఉన్నాడు అని తాను తిరిగిరాగానే నర్సాపూర్ అభ్యర్థి ఎవరో అనేది తేలుతుంది అని పార్టీ నాయకులూ చెప్పారు.మంత్రి రామారావుని సీటు కోరుతున్న మదన్ రెడ్డి, సునీత లక్ష్మా రెడ్డి ఇద్దరు కూడా కలిశారు. రామారావు మాత్రం అంత నాన్నగారే చూస్తున్నారు అని, ఆయననే అభ్యర్థి ఎవరో త్వరలో తెలుస్తారు అని చెప్పటంతో మళ్ళీ పరిస్థితి మొదటికి వచ్చింది.వయసు పైపడిందనే కారణం తప్ప, మదన్ రెడ్డి పైన ఎటువంటి కంప్లైంట్స్ లేకపోవటం, తనకు ముఖ్యమంత్రి తో పాటు, జిల్లా మంత్రి అయినా టి హరీష్ రావు మద్దతు ఉండటం, అన్నింటికంటే మిన్నగా మదన్ రెడ్డి పోటీచేస్తేనే పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని ఇంటెలిజెన్స్, పార్టీ క్యాడర్ కూడా చెప్పడం తో పార్టీ నాయకత్వం అభ్యర్థిని మార్చాలనే విషయంలో పునరాలోచనలో పడింది.పార్టీ నియోజకవర్గ నాయకులూ మాత్రం, అభ్యర్థి ఎవరనేది తెలిస్తే వారు కూడా మిగతా నియోజకవర్గ అభ్యర్థులలాగా ప్రచారం చేసుకుంటామని అంటున్నారు. అభ్యర్థి ఎవరనేది తేలకపోవటం తో, నర్సాపూర్ లో మంత్రి హరీష్ రావు కూడా ఎటువంటి కార్యక్రమాలు చేయడం లేదు. అభ్యర్థి ప్రకటన లేటు కావడంతో, నర్సాపూర్ బిఆర్ఎస్ నాయకుల్లో, క్యాడర్లో స్థబ్ధత నెలకొని ఉన్నది.సునీత లక్ష్మారెడ్డి కి మాత్రం ఒక పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత సపోర్ట్ ఉందని, తానే అన్ని అయ్యి పార్టీ నాయకత్వం తో మాట్లాడుతున్నారు అని తన అనుచరులు చెపుతున్నారు.

# కేసీఆర్ విజన్‌తోనే స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహిస్తూ, మరొకవైపు ప్రఖ్యాత క్రీడలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, హైదరాబాద్‌ను క్రీడల హబ్‌గా తీర్చిదిద్దిందని నిరంతర క్రీడా కార్యక్రమాల నిర్వహణ, క్రీడాకారుల ప్రోత్సాహం ఉండే విధంగా కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. వినూత్న క్రీడా కార్యక్రమాలకు తెలంగాణ నెలవు కావడంతో ఎంతోమంది ఔత్సాహిక క్రీడాకారులకు స్ఫూర్తి లభిస్తోందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ 'థాయ్ బాక్సింగ్' పోటీల విజయవంతానికి సంపూర్ణ సహకారం అందజేస్తుందని డాక్టర్ ఆంజనేయ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ చుబుకేశ్వర్, మహారాష్ట్ర శాసన సభ్యుడు (శివసేన, ఉద్ధవ్‌థాక్రే వర్గం), తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె. జగదీశ్వర్ యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు డా? ఎస్. ఆర్. ప్రేమరాజ్, డా? వెంకటేశ్వర రెడ్డి, థాయ్ బాక్సింగ్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షుడు సంతోష్ ఖైర్నార్, ప్రతినిధులు హాజి దస్తగిర్ మనియార్, పి. వై. అట్టార్, కె. యూనస్, ఇంతియాజ్ మిర్జాబేగ్, అల్‌హాజ్ మహమ్మద్ సబీర్, డా? కె. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# జమిలీ జిందాతిలిస్మాతా..!

జమిలి ఎన్నికలపై చర్చ సద్దుమణిగిందని అనుకున్నప్పుడల్లా అది మళ్లీ మళ్లీ రాజుకోవటం ఏడెనిమిదేళ్లుగా రివాజైంది. కానీ ఈసారి ఉన్నట్టుండి అందుకు సంబంధించి తొలి అడుగుపడింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కమిటీ విధివిధానాలు, అందులో ఉండే నిపుణుల వివరాలు ఇంకా తెలియాల్సేవున్నా ఇండియా కూటమి సమావేశాల్లో తీరిక లేకుండా వున్న విపక్షాలకు ఇది ఊహించని పరిణామం.దేశంలో జమిలి ఎన్నికలు 1952 నుంచి 1967 వరకూ జరిగాయి. కానీ దానికి తూట్లు పొడిచింది కేంద్రంలోని పాలకులే. అప్పటి నెహ్రూ సర్కారు 1959 జూలైలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలోని తొలి కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని 356వ అధికరణ ప్రయోగించి బర్తరఫ్ చేసింది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని చక్కదిద్దేవరకూ ఆ అధికరణ దశాబ్దాలపాటు దుర్వినియోగం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించే ధోరణి వెర్రితలలు వేసి ప్రభుత్వాలు కుప్పకూలాయి. అసెంబ్లీలు రద్దయ్యాయి. ఈ కారణాలన్నిటివల్లా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలది తలోదారీ అయింది. పాలక పార్టీలను చీల్చటం, చీలికవర్గంతో కొత్త ప్రభుత్వాలను ప్రతిష్టించటం రివాజైంది. పార్లమెంటుకూ, అసెంబ్లీలకూ ఏకకాలంలో ఎన్నికలు జరగాలనీ, అందువల్ల ఎంతో ప్రజాధనం ఆదా అవుతుందనీ ఆ విధానాన్ని సమర్థిస్తున్నవారు చెబుతున్నారు. అంతేకాదు, తరచు ఎన్నికలవల్ల అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతున్నదని కూడా వారి వాదన. కానీ ఈ రకమైన వాదనలను కొట్టి పారేస్తున్నవారు కూడా గణనీయంగానే ఉన్నారు. అభివృద్ధి పనులకు ఎక్కడ ఆటంకం ఏర్పడిందో చూపాలని సవాలు చేస్తున్నారు.ప్రకృతి విపత్తుల సమయంలోనో, మరే అత్యవసర సందర్భాల్లోనో ప్రభుత్వాలను ఎన్నికల సంఘం నిరోధించిన దాఖలాలు లేవు. కాకపోతే ఓటర్లను ప్రలోభపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందటానికి ఉద్దేశించే పథకాలను మాత్రం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ప్రకటించకుండా ఆపుతున్నారు. అందువల్ల జనం నష్టపోయారని చెప్పడానికి ఎటువంటి దాఖలాలూ లేవు. దేశంలో ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీల ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. మిగతా రాష్ట్రాలను కూడా ఈ చట్రంలోకి తీసుకు రావటమే కేంద్రం ఉద్దేశం.'ఒకే దేశం?ఒకే ఎన్నికలు' అన్న నినాదం కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచీ వినిపిస్తోంది. అంతక్రితం 2003లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి ఈ విషయంలో కొంత ప్రయత్నం చేశారు. అప్పటి కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీతో ఆయన చర్చించారు. కానీ ఎందుకనో తదుపరి చర్యలేమీ లేవు. జస్టిస్ బీపీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలోని లా కమిషన్ సమర్పించిన 170వ నివేదిక సైతం చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. 1983లో కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈమాటే చెప్పింది. అయితే రాజ్యాంగ సవరణ, ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణ, చట్టసభల నియమనిబంధనల సవరణ వగైరాలు చేయకుండా జమిలి ఎన్నికలు సాధ్యంకాదని 2018లో జస్టిస్ బీఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ తన ముసాయిదా నివేదికలో అభిప్రాయపడింది. ఒక ఏడాది వేర్వేరు నెలల్లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలన్నిటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించటం ఉత్తమమని సూచించింది. తరచు ఎన్నికల వల్ల ఖజానాకు తడిసిమోపెడు ఖర్చు అవుతున్నదన్నది వాస్తవం. దీనికితోడు రాజమార్గాల్లో, దొంగదారుల్లో ఎన్నికల జాతరకు వచ్చిపడే వేల కోట్ల రూపాయలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్నాయి. ఉదాహరణకు 2009 సార్వత్రిక ఎన్నికలకు ఖజానాకు రూ. 1,115 కోట్లు ఖర్చు యితే, 2014 నాటికి ఇది రూ. 3,870 కోట్లకు పడగలెత్తింది. ఇదంతా సర్కారుకయ్యే వ్యయం. పార్టీలూ, అభ్యర్థులూ చేసే ఖర్చు ఇందుకు ఎన్నో రెట్లు ఎక్కువుంటుంది.కానీ రోగం ఒకటైతే మందు మరొకటన్నట్టు ఈ సమస్యలకు జమిలి ఎన్నికలే పరిష్కారమని పాలకులు చేస్తున్న వాదన సరికాదు. ఎన్నికల్లో ధనప్రభావం అరికట్టడానికి ఎన్నికల సంస్కరణలు అవసరం. ఎన్నికల విశ్వసనీయత పెంచటానికి దొంగ ఓట్లను అరికట్టడం అవసరం. అలవిమాలిన వాగ్దానాలతో ప్రజలను ఆకర్షించి, అధికారంలోకొచ్చాక వంచించే పార్టీలపై చర్యలు తీసుకోవటం అవసరం.కానీ జరిగిందేమిటి? అసలే పార్టీలు వెచ్చించే కోట్లాది రూపాయల సొమ్ము ఎక్కడిదో తెలిసే అవకాశంలేని ప్రస్తుత పరిస్థితిని మరింత జటిలం చేసేలా ఎన్నికల బాండ్ల విధానానికి తెరలేపారు. 'ఒకే దేశం?ఒకే ఎన్నికలు' గొప్ప ఆదర్శంగా కనిపించవచ్చు. చూడదల్చుకున్నవారికి ఇందులో జాతీయతా భావన కూడా దర్శనమీయొచ్చు. కానీ ఎన్నికల ప్రక్షాళనకు ఇది దోహదపడేదెంతఇంతకూ జమిలి ఎన్నికల విధానం అమలు చేయటం మొదలెట్టాక రాష్ట్రాల్లో గడువుకు ముందే అసెంబ్లీలు రద్దు చేయాల్సివస్తే ఏం చేస్తారు? 90వ దశకంలో మాదిరే కేంద్రంలోనే అస్థిరత ఏర్పడి లోక్‌సభ రద్దు చేయాల్సివస్తే మార్గం ఏమిటి? ఇవన్నీ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఎటూ పరిశీలిస్తుంది. ఇక రెండు చట్టసభలకూ ముడివేయటంవల్ల ఫెడరలిజం దెబ్బతింటుందనేవారూ... జాతీయ అంశాల ప్రాముఖ్యత పెరిగి స్థానిక అవసరాలు, ఆకాంక్షలు మరుగునపడతాయనేవారూ ఉన్నారు.అయితే 2019లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా అసెంబ్లీల ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు వెలువడిన ఫలితాలు గమనిస్తే ఇది అర్ధసత్యమే అనిపిస్తుంది. ఏదేమైనా జమిలి ఎన్నికల విధానంపై విస్తృతమైన చర్చకు చోటిచ్చి, అందులో వ్యక్తమయ్యే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగులు వేయాలి. తొందరపాటు పనికిరాదు.

## 19కి బెయిల్ పిటీషన్ వాయిదా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు వేసుకున్న బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు రెండు పిటిషన్లు వేశారు. బెయిల్, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టులో అభ్యర్థన పెట్టుకున్నారు. ఈ రెండు పిటిషన్లను విచారణకు స్వీకరించిన ఏసీబీ కోర్టు.. వాదనలను 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన టైంలో చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్ అంశాన్ని న్యాయమూర్తి ప్రస్తావించారు. ఇప్పుడు మధ్యంతర బెయిల్ వస్తే క్వాష్ పిటిషన్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై ఎలాంటి ఆరోపణలు లేకపోయినా కేసు నమోదు చేసి జైల్లో పెట్టారని బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు పిటిషన్ వేశారు. కనీసం ఎఫ్ఐఆర్‌లో కూడా తన పేరు లేదని కోర్టుకు తెలియజేశారు. ఏపీఎస్‌డీసీ ఛైర్మన్ ఇచ్చిన ఫిర్యాదులో కూడా తన పేరు లేదని గుర్తు చేశారు. రాజకీయంగా ప్రతికారం తీర్చుకోవడానికే ఈ కేసులో ఇరికించారని దీన్ని పరిగణలోకి తీసుకొని బెయిల్ ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకున్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా




జగిత్యాల - ప్రభాత సూర్యుడు

ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు..శుక్రవారం రోజున జిల్లా సమీకృత అధికారుల సముదాయాల సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మీడియా ప్రతినిధులకు ఓటరు నమోదు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించామని తెలిపారు. భారత ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిర్ణీత సమయానికి మన దేశంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతీ సంవత్సరం అర్హత గల వారిని ఓటరుగా నమోదు చేయించడం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నామని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఓటరు నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. దివ్యాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నామని, మరణించిన, శాశ్వతంగా వెళ్ళిపోయినా నిబంధనల మేరకు వారి పేర్లను తొలగిస్తూన్నామని, ఎప్పటికప్పుడు ఎలక్టోరల్ జాబితాను నవీకరిస్తున్నామని తెలిపారు. 19 ఏళ్ళ వయస్సు కలిగిన యువతను ఓటరు జాబితాలో నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఎన్నికల కమిషన్ సంవత్సరంలో 4 దఫాలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించందని అన్నారు. ప్రతీ సంవత్సరం జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు వయస్సు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఓటరు నమోదు మార్పులు చేర్పులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువత పేర్లను ఇంకను సుమారు 15 వేల మంది ఓటరు గా నమోదు చేసుకోవలసి ఉందని సూచనప్రాయంగా తెలుపుతూ మీడియా ద్వారా అట్టి యువతకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు. 19 నాటికి ఓటరు నమోదు కార్యక్రమం ముగుస్తున్నప్పటికి, అక్టోబర్ 1, 2023 నాటికీ 18 ఏళ్లు నిండిన వారు కూడా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తుది ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉంటుందని, తన పేరుతొ పాటు కుటుంబ సభ్యుల పేర్లను కూడా జాబితాలో సరి చూసుకోవాలని వివరించారు. కళాశాల స్థాయి నుండి ఎన్నికల నిర్వహణకు యువతకు అవగాహన కల్పిస్తు న్నామని తెలిపారు.

ఆనంతరం అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ కుల మతాలు, వివిధ వర్గాల ప్రజలతో భారతదేశం ముందే ఉందని, ఆనాటి కాలంలో వివిధ ప్రాంతాలలో సంస్థానాలు ఉండేవని, నిరక్షరాస్యులు, పేద వర్గాల వారు, బానిసలు నివసిస్తుండేవారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రజా స్వామ్య దేశంగా అవతరించిందని తెలిపారు. ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా భారత రాజ్యాంగం రచించుకోను ఆ దిశగా పయనిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు.అర్హత గల ప్రతీ యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని నిర్భయంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఆనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మీడియా మిత్రులతో స్వీప్ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని, భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా నిలవడం జరిగిందని, ఆనాటి యూరోపిన్ దేశాలలో జరిగిన కార్యక్రమాలపై వివరంగా తెలిపారు.

# ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు

(మొదటిపేజీ తరువాయి)

కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో ఈ కాలేజీలు ఏర్పాటు కాబోతున్నాయి. ఎన్నో కార్య క్రమాల్లో పాల్గొంటామని, కానీ ఈ కార్యక్రమం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తుందని తెలిపారు. పరిపాలన చేతకాదు అని ఎగతాళి చేసిన పరిస్థితుల నుంచి ఇప్పుడు తెలంగాణలోని ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నామని కేసీఆర్ అన్నారు. గతంలో రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఇవాళ ఆ సంఖ్య 26కు చేరుకుందని తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరానికి 8 కాలేజీలు కొత్తగా ప్రారంభం కాబోతున్నట్లు తెలిపారు. ఈ కొత్త వైద్య కళాశాలలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం కూడా లభించినట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. 2014లో రాష్ట్రంలో 2,850 మెడికల్ సీట్లు ఉంటే 2023 నాటికి 8,515 మెడికల్ సీట్లు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాఖ మంత్రి, కార్యదర్శిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. 85 శాతం మెడికల్ సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కాలని పటిష్టంగా పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ద్వారా ప్రతి సంవత్సరం 10 వేల మంది వైద్యులను ఉత్పత్తి చేయబోతున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో.. అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని కేసీఆర్ అన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకునే మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనతగా తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆస్పత్రులు నిర్మాణం కాబోతున్నాయని.. త్వరలోనే 50 వేల పడకలకు చేరుకోబోతున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కిట్ అంటే.. నాలుగు సబ్బులు, మూడు వస్తువులు కాదని.. వేజ్ లాస్ ను భర్తీ చేయడమే కేసీఆర్ కిట్ వెనక ఉన్న ఫిలాసఫీ అని కేసీఆర్ స్పష్టం చేశారు. నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులకు వెళ్తుంటారని.. వారి ఆరోగ్యాన్ని, శిశువు ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో మానవీయ కోణంలో తీసుకు వచ్చిందే కేసీఆర్ కిట్ అని తెలిపారు. అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీలను ఆస్పత్రులకు తీసుకు వచ్చి చికిత్స చేయిస్తున్నామని, డెలివరీ తర్వాత తల్లీబిడ్డలను వారి ఇంటికి తరలిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఇలాంటి సౌకర్యం మరే రాష్ట్రంలోనూ లేదని వెల్లడించారు. కేసీఆర్ కిట్ తో మంచి ఫలితం వచ్చినట్లు కేసీఆర్ తెలిపారు.

2014లో తల్లులు 92 మంది చనిపోతే.. ఇవాళ 43 కు తగ్గించినట్లు తెలిపారు. శిశు మరణాలను 21కి తగ్గించామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు జరిగేతే.. ఇప్పుడు 76 శాతానికి పెంచామన్నారు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలుదేశంలోనే వైద్యరంగంలో తెలంగాణలో శుక్రవారం సరికొత్త రికార్డు నమోదైంది. ఒకే రోజు తొమ్మిది ప్రభుత్వ వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయి. కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ సాక్షాత్తు ప్రారంభించారు. తెలంగాణ నుంచి ఏడాదికి 10 వేల మంది డాక్టర్లు తయారవుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. బోధనా కాలేజీలే కాదు, వాటికి అనుబంధంగా ఆస్పత్రులు కూడా ఉంటాయన్నారు. రాష్ట్రంలో 50 వేల పడకల్ని ఆక్సిజన్ బెడ్స్‌గా మార్చుకున్నాని తెలిపారు. 10 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు, పారామెడికల్ కోర్సులు అందుబాటులోకి రానున్నట్లు సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వైద్యఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పండుగ వాతావరణంలో నిర్వహించింది. మెడికల్ కాలేజీ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఇటీవల మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. కనీసం 15-20 వేల మందితో జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు.

ఇందులో యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుతో పాటు అదనంగా అందుబాటులోకి రానున్న దవాఖానతో విద్యార్థులకే కాకుండా ప్రజలకు కూడా అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందుతాయని తెలిపారు.కేవలం కార్పొరేట్ దవాఖానల్లో మాత్రమే అందుబాటులో ఉండే ప్రపంచ స్థాయి రోబోటిక్ వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం నిమ్స్, ఎంఎన్‌జే డిస్పెన్సరీలకు విస్తరించింది. తద్వారా పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలు ఉచితంగా అందుతున్నాయి. నిమ్స్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఇటీవల రూ. 156 కోట్లు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ ప్రాంతంలో గుండెకాయ లాంటి హైదరాబాద్ వాసుల వైద్య అవసరాలను తీర్చేందుకు జీహెచ్ ఎంసీ పరిధిలోని 6 జోన్లకు 6 డీఎంహెచ్ ఓ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. గాంధీలో సంతానోత్పత్తి కేంద్రం, అవయవ మార్పిడి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. గాంధీ, నిమ్స్, అల్వాల్‌లో సూపర్‌స్పెషాలిటీ ఎంసీహెచ్‌లు నిర్మాణంలో ఉన్నాయి. జీహెచ్‌ఎంసీలో 350 బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉన్న హైదరాబాద్ ను అధునాతన వైద్య సేవలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చి మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం.

# సిపిఐ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కన్వీనర్ గా ముత్యాల యాదిరెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సిపిఐ పార్టీ కన్వీనర్ గా ముత్యాల యాదిరెడ్డిని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం లో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేల సిపిఐ పార్టీ 119 నియోజకవర్గ నూతన కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నూతన కమిటీ కన్వీనర్ గా అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి గా ఉన్న ముత్యాల యాదిరెడ్డిని నియమించినట్టు, తనతోపాటు 29 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రంగ రెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ.. నాకు అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వంనికి ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గం లో పార్టీ బలోపేతం చేయుటకు తన వంతు కృషి చేస్తానని కమిటీ సభ్యుల సహకారం ఉండాలని రానున్న ఎన్నికల్లో సిపిఐ బలనిరూపణ చూపిస్తామని, అధికార పార్టీ గెలుపు ఓటమిలో సిపిఐ ప్రధాన పాత్ర పోషించే ల సిపిఐ ఉంటుందని, వామపక్ష ఐక్య ఉద్యమలు నిర్మిస్తామని తెలిపారు.

# పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### చైర్ పర్సన్ స్వప్న చిరంజీవి




అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు

ప్రజలు ప్రతి ఒక్కరూ విధిగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి సూచించారు. స్వచ్ భారత్ దివస్ లో భాగంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి మాట్లాడుతూ.. ఇండ్లలో ప్రతి ఒక్కరు తడి పొడి, చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని, అదేవిధంగా బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకొని, తమవంతుగా మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ దశరథ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### గ్యార మల్లేష్



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు

బహుజన్ సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గౌరెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బహుజన సమాజ్ పార్టీ జెండా దిమ్మెను రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ గ్యార జగన్ ప్రారంభించి, బిఎస్పి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ తమ గ్రామాలలో జెండా దిమ్మలను ఏర్పాటు చేసుకోవాలని, రాబోవు ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి రాములు, బండ నవీన్ రెడ్డి, గ్యార రవి, యంజాల్ ప్రహ్లాద, ప్రభాకర్, లక్ష్మణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిలోఫర్ నుంచి బాలుడు ఆదృశ్యం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నాంపల్లి నిలోఫర్ హాస్పిటల్ లో ఆరు నెలల బాబు ఫైజల్ ఖాన్ గురువారం రాత్రి నుంచి కలిపించడంలేదు. గండిపేట ప్రాంతానికి చెందిన నాలుగు సంవత్సరాల పెద్ద బాబును అనారోగ్యం కారణంగా నిలోఫర్ హాస్పిటల్ కు తల్లిదండ్రులు తీసుకువచ్చారు. భోజనం కోసం తల్లి నిద్రపోతున్న పిల్లలిద్దరిని మంచంపై వదిలి బయటికి వెళ్లింది.ఆదే సమయంలో ఆరు నెలల చిన్న కుమారుడ్ని గుర్తు తెలియని వ్యక్తులుఎత్తుకెల్లారు. రాత్రి నుండి కనిపించకపోవడంతో బాబు తండ్రి సల్మాన్ ఖాన్ నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

# సంగీత ప్రపంచానికి మకుటం లేని మహారాణి

## ఎమ్మెస్ సుబ్బలక్ష్మి

### నేడు ఆమె జయంతి



ఎం.ఎస్.సుబ్బులక్ష్మి లేదా ఎం.ఎస్.గా పేరుగాంచిన మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని , నటి. ఈమె భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి సంగీత కళాకారిణి, ఆసియా నోబెల్ ప్రైజ్‌గా పరిగణించే రామన్ మెగసెసే పురస్కారం పొందిన తొలి భారతీయ సంగీత కళాకారిణి. సంగీత ప్రపంచానికి మకుటం లేని మహారాణిగా ఎన్నో అవార్డులను ఎంఎస్ సుబ్బులక్ష్మి సొంతం చేసుకున్నారు. టీటీడీ ఆస్థాన సంగీత విద్వాం సురాలిగా కూడా ఆమె సేవలందించారు. తెలుగు నేలపై ప్రముఖంగా వినిపించే వేంకటేశ్వర సుప్రభాతం పాడింది కూడా ఆమే.కర్ణాటక సంగీత విద్వాంసురాలు మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి సెప్టెంబరు 16, 1916న తమిళ నాడులోని మదురైలో జన్మించారు. తల్లిదండ్రులు సుబ్రహ్మణ్య అయ్యర్, షణ్ముఖవడివేర్. ఆమె నానమ్మ అక్కమ్మాళ్ వయొలిన్ విద్వాంసురాలు. చాలా చిన్నవయసులోనే సుబ్బులక్ష్మి సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వద్ద కర్ణాటక సంగీతాన్ని, పండిట్ నారాయణరావ్ వ్యాస్ శిక్షణలో హిందుస్థానీ సంగీతాన్ని సాధన చేశారు.భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి సంగీత విద్వాంసు రాలు సుబ్బులక్ష్మి. అంతేకాదు, ఆసియా నోబెల్ బహుమతిగా చెప్పుకునే రామన్ మెగసేసే అవార్డు పొందిన తొలి భారతీయ సంగీత విద్వాంసురాలు కూడా. 17 సంవత్సరాలకే సొంతంగా ప్రదర్శనలిచ్చే స్థాయికి ఎదిగారు సుబ్బులక్ష్మి. భారత దేశ సాంస్కృతిక రాయబారిగా లండన్, న్యూయార్క్, కెనడా వంటి దేశాల్లో కూడా సంగీత ప్రదర్శన లిచ్చారు. 1927లో తన 11ఏళ్ల వయసులో సుబ్బులక్ష్మి తిరుచిరాపల్లిలో తొలి ప్రదర్శన ఇచ్చారు. దీన్ని తిరుచిరాపల్లికి చెందిన కాంగ్రెస్ నేత నటేశ అయ్యర్ ఏర్పాటు చేశారు.

1936లో సుబ్బులక్ష్మి మద్రాసుకు చేరారు. 1938లో సేవాసదన్ అనే సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థా నాల ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా కూడా సుబ్బు లక్ష్మి సేవలందించారు. 2004 డిసెంబరు 11న చెన్నైలో మరణించారు.

# నిర్మల్ లో వైద్య కళాశాల ప్రారంభం

నిర్మల్- ప్రభాత సూర్యుడు

నిర్మల్ జిల్లా కేంద్రంలో 16 కోట్లతో నిర్మించిన వైద్య కళాశాలను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వర్చువల్ గా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. నిర్మల్ లో మెడికల్ కళాశాల సందర్భంగా ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి దివ్య నగర్ లోని మెడికల్ కళాశాల వరకు భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభా యాత్రలో వైద్య సిబ్బందితోపాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని పేర్కొన్నారు. విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే విద్యను అభ్యసించుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి కృషితోనే ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు పోతుం దన్నారు. విద్యార్థులు మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకొని వైద్యరంగంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం దివ్య గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాలాభిషేకం చేశారు.

# కిషన్ రెడ్డి బైక్ ర్యాలీ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి పరకాల వరకు బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే అమృత మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా.. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఈ ర్యాలీని జరుపుతోంది. నిజాం రజాకార్ల పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు నివాళులు అర్పిస్తూ సాగే ఈ ర్యాలీని తెలంగాణ ఎన్నికల ఇంఛార్జి ప్రకాష్ జవదేకర్ జెండా ఊపి ప్రారంభించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ముందుండి బైక్ నడపుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర సర్కారు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాఠశాల పుస్తకాల్లో విమోచన పోరాటాన్ని పొందుపరచాలని, సైనికులు మరణించిన స్థలాలను స్మారక చిహ్నాలుగా అభివృద్ధి చేయాలే డిమాండ్ తో బీజేపీ బైక్ ర్యాలీ చేపట్టింది. సికింద్రాబాద్ క్లాక్ టవర్, ఓయూ, తార్నాకా, ఉప్పల్, భైరోన్ పల్లి, ఖిలాషాపూర్, పరకాల మీదుగా బైక్ ర్యాలీ సాగనుంది. సాయంత్రం బహిరంగ సభలో కిషన్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించబోతున్నారు. పరేడ్ గ్రౌండ్ లో 17వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. ముగ్గురు సీఎంలకు కూడా ఆహ్వానం పలికారు. సెప్టెంబర్ 17వ తేదీన విశ్వకర్మ పథకాన్ని వరంగల్ లో లాంచ్ చేయ బోతున్నారు. అధికారిక కార్యక్ర మంతో పాటు బీజేపీ బహిరంగ సభలను.. అక్కడే రెండు వేర్వేరు చోట్ల నిర్వహించబోతున్నారు. సెప్టెంబర్ 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 450 మందిని సెలెక్ట్ చేసి మండలాల వారీగా పర్యటించనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీన పరేగ్ గ్రౌండ్స్ లో జరగబోయే సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా జాతీయ జెండాను ఎగురవేసి, మిలటరీ బలగాల కవాతుతో గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో వరుసగా రెండో ఏడాది కూడా పాల్గొంటారు.

# బీఆర్ఎస్ తో కలిసేదే లేదు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణాలో అసీంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ పార్టీలలో భయం ఎక్కువవుతోంది. ఈసారి జరగనున్న ఎన్నికలు అన్ని పార్టీలకు చాలా కీలకం కానున్నాయి. ఒకవేళ కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ మళ్ళీ గెలిస్తే ఇక బీజేపీ, కాంగ్రెస్ లు తట్ట బుట్ట సర్దుకోవాల్సిందే, భవిష్యత్తులో ఇక కేసీఆర్ ను టచ్ చేసే అవకాశమే ఉండదు. అందుకే కాంగ్రెస్ మరియు బీజేపీలు గట్టిగా కేసీఆర్ ను ఓడించాలని విడివిడిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక తాజాగా బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మాపై ప్రచారం చేస్తున్నట్లుగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ లు కలిసి పోటీ చేయడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇది ముమ్మాటికీ తప్పు ప్రచారమేనని కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. తెలంగాణాలో మా పోరు ఏకపక్షముగానే సాగుతుందని.. ఎవ్వరితోనూ పొత్తులు పెట్టుకోవలసిన అవసరం లేదన్నారు కిషన్ రెడ్డి.

# టెట్ పరీక్షలో విషాదం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ముగిసింది. పరీక్ష హాళ్లలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొత్తం 1,139 పరీక్షా కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో టెట్ పేపర్–1, పేపర్–2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పేపర్–1 పరీక్షకు 1,139 కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,69,557 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పేపర్–2 పరీక్షకు 913 పరీక్షా కేంద్రాల్లో 2,08,498 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అయితే ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన టెట్ ఎగ్జామ్ లో విషాదం చోటుచేసుకుంది. సమయం కంటే ముందే హాజరు కావాలని 8నెలల నిండు గర్భిణీ ఎగ్జామ్ రాసేందుకు పరుగెత్తుకుంటూ వచ్చి ఎగ్జామ్ హాల్లో కుప్పకూలిపోయింది. స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. గచ్చిబౌలిలో అరుణ్, రాధిక నివాసం ఉంటున్నారు. రాధిక 8 నెలల గర్భవతి. రాధిక టెట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ అవుతుంది. అయితే ఇవాళ టెట్ ఎగ్జామ్ ఉండటంతో సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు భర్త అరుణ్ తో కలిసి రాధిక వెళ్లింది. పరీక్షకు వెళ్లే తొందరలో తను ఎనిమిది నెలల గర్భవతి అనే సంగతి మరిచింది. పరిగెత్తుకుంటు పరీక్షా గదికి చేరుకుంది. తన సీటులో కూర్చొంది ఇంతలోనే రాధికకు బీపీ ఎక్కువై, చెమటలొచ్చి పరీక్షా గదిలోనే రాధిక పడిపోయింది. అక్కడున్న విద్యార్థులందరూ భయాందోళనకు గురయ్యారు. రాధిక పడిపోవడం ఉపాధ్యాయులకు చెప్పడంతో రాధికపై నీళ్లు చెల్లిన ప్రయోజనం లేకుండా పోయింది. అక్కడే ఉన్న పోలీసులకు, యాజమాన్యానికి చెప్పడంతో వెంటనే రాధికను పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. రాధికను వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. రాధిక మృతితో భర్త అరుణ్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఎగ్జామ్ రాసేందుకు వచ్చిన తన తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎగ్జామ్ హాల్ కు తొందరగా వెళ్లాలనే టెన్షన్ తోనే ఇలా జరిగిందని వాపోయాడు. తన భార్యను కోల్పోయానని వాపోయాడు.

# యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు




పెద్దపల్లి- ప్రభాత సూర్యుడు

తెలంగాణ యూట్యూబర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మారం తిరుపతి యాదవ్, బత్తుల లక్ష్మయ్య యాదవ్, అమరేందర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా హాజరయ్యారు. జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గానికి ఐదుగురు చొప్పున విశిష్ట కళా సేవలు అందించిన వారి కళా నైపుణ్య ప్రతిభకు గాను అసోసియేషన్ నాయకులు సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు. కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ భావితరాలకు అందించాలనే సంకల్పంతో యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, పసులేటి సదయ్య, బడిగల గణేష్ తెలిపారు.

# పలాస నియోకవర్గ కేంద్రంలో ఉద్రిక్తత

శ్రీకాకుళం- ప్రభాత సూర్యుడు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నేతలు పలాస కేటి రోడ్లో రీలే నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షకు సంఘీభావం తెలపడానికు వచ్చిన మాజీ మంత్రి గౌతు శివాజీను పోలీసులు అదుపులోకు తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. శివాజీను పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పలాసలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్లో శివాజి తీవ్ర అస్వస్థతకు గురైయారు. విషయం తెలియగానే గౌతు శిరీష, టిడిపి నాయకులు. దీక్షా శిబిరం నుండి నినాదాలు చేస్తూ ర్యాలీగా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు చేరుకుననారు. శివాజీను ఆసుపత్రుకు తరలించామని పోలీసులు వెల్లడించారు. శివాజీను ఎక్కడకు తరలించారో చెప్పాలంటూ పోలీస్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు అందోళనకు దిగారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN: 501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215